విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 08, అక్టోబరు 2024

వేదవతి హగిరి మీదుగా రాకపోకలు

విశాలాంధ్ర-కణేకల్లు టౌన్: కనేకల్ నుండి మాల్యం మీదుగా వేదవతి హగిరి మీదుగా మళ్లీ రాకపోకలు ప్రారంభం కానున్నాయి. నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వానలకు వేదవతి హగరి వరదల కారణంగా కనేకల్ మాల్యంకి మధ్యలో ఉన్న వేదవతి హగరి దారి వరదల కారణంగా మట్టి దారి కొట్టుకొని పోయిన సంగతి అందరికీ తెలిసినదే. ఈ విషయంపై విశాలాంధ్ర కథనం ప్రచురించింది కూడా. స్పందించిన టీడీపీ నేతలు సొంత ఖర్చులతో మట్టిని ట్రాక్టర్ల మీదుగా మట్టిని తెప్పించి కొట్టుకొని పోయిన చోట తిరిగి యధా విధంగా గట్టి గరుసు మట్టిని వేసి మళ్లీ దారిని యధావిధిగా మరమ్మత్తులు చేపడుతున్నారు. మంగళవారంతో పూర్తి అవుతుందని తెలుపుతున్నారు. మళ్లీ వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగుదని తెలుపుతున్నారు.

కల్లుగీత వృత్తి కార్మికుల సొసైటికి పదిశాతం రిజర్వేషన్ అమలు చేయాలి

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఏపి చేతివృత్తుల దారుల సమాఖ్య

విశాలాంధ్ర-అనంతపురం: ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో మద్యం పాలసీలో కల్లుగీత కుల సామాజిక వర్గానికి 10%శాతం రిజర్వేషన్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో కల్లుగీత కుల సామాజిక వర్గానికి 10 శాతం షాపులు రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించిందని, కల్లుగీత సామాజిక వర్గంలో కల్లుగీత కార్మికులుగా అనేక మంది అవృత్తిని వదిలిపెట్టి ఇతర వ్యాపారాలు, వ్యాపకాలు చేసుకొని ఆర్థికంగా స్థిరపడ్డారన్నారు. దీనివల్ల ఈ రిజర్వేషన్లు అమలులో కేవలం డబ్బున్న వారికి మాత్రమే 10శాతం షాపులు ఇవ్వడంతో అనేక సంవత్సరాలుగా వృత్తిని చేసుకుంటు న్న వారికి అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దయచేసి మద్యం షాపులలో కల్లుగీత సొసైటిలకు మాత్రమే 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కల్లుగీత కార్మికులకు న్యాయం చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గొర్రెలు, మేకలు పెంపకదారులు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.పోతులయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివిహరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు సి.నాగప్ప, నగర అధ్యక్షులు గోవిందరాజులు, నాగర కార్యదర్శి వీరాంజి, నగర గౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ, గొర్లు, మేకల పెంపకార్ల సంఘం జిల్లా నాయకులు బండి వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి చేయండి..

కమిషనర్‌కు ఎమ్మెల్యే ఆదేశాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ పనులు దగ్గరుండి పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం వ్యక్తిగత కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు కడుపునిండా అన్నం పెట్టే పథకమన్నారు.ప్రతిఒక్కరూ ప్రతిష్టాత్మకంగా చేపట్టాలన్నారు. ఈనెల 9న 11 గంటలకు ప్రారంభమవుతుందని అందుకు కావలసిన వసతులనుఅధికారులు దగ్గరుండి చూసుకోవాలని వారు పేర్కొన్నారు.

విశాలాంధ్ర ఎఫెక్ట్

వెలిగిన విద్యుత్తు బల్బులు



విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని ఆసుపత్రిమెయిన్ రోడ్డు అంధకారంలో మునిగి పో యిందని విద్యుత్ స్థంబాలకు బల్బులున్నా వెలగని దుస్థితి నిరంతరం రాత్రిం బవళ్లు ఆసుపత్రికి రోగులు వస్తూ పోతుంటారు. అంధాకారంలో భయాందోళనతో ఆసుపత్రికి వెళ్లాల్సిన దుస్థితి తయారయిందనే వార్తకు స్పందించిన, పంచాయితీ సర్పంచ్ విద్యుత్ స్థంబాలకు లైట్లు అమర్చారు. ప్రజలు సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

జొన్న పంట నష్టం..రైతన్నకు కష్టం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండలంలో రెండు రోజులు గా కురిసిన వర్షానికి సిద్ధరాం పురం గ్రామశివారులో సాగైనజొన్నపంటకు నష్టం జరిగి రైతన్న కష్టం ఎదురైంది. సిద్దరాంపురం గ్రామానికి చెందిన రైతులు నగేష్, లింగన్న, రామన్నగౌడ్, మల్లయ్య, గాదిలింగ, గంగన్న, తిమ్మయ్యలతో పాటు మరికొందరు రైతులు జొన్న, పత్తి తదితర పంటలు సాగుచేశారు. ఇటీవల కురిసిన వర్షానికి 20 రోజులు జొన్నపైరు పంట అయిన నలకొరగడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 300 ఎకరాలకు పైగా సాగైన జొన్న తదితర పంటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజులకే రూ.15 వేలకుపైగా ఎకరానికి పెట్టుబడి పెట్టామని ఒక్కరోజు కురిసిన వర్షానికి భారీగా పొలాలలో నీరు పారి జొన్న మొక్కలు మొత్తం నేలకొరిగిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల ద్వారా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

శింగనమల మరవమ్మన సిక్స్‌వే పై ఫ్లై ఓవర్ నిర్మించండి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మరవకొమ్మన సిక్స్‌వే ఫ్లై ఓవర్ నిర్మించాలని సింగనమల మండల ప్రజలు యువకులు శింగనమల తహసిల్దార్ బ్రహ్మయ్యకు ఎంపీడీవో నిర్మల కుమారికి వినతిపత్రం అందించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మన జిల్లా కేంద్రం నుండి తాడిపత్రికి వెళ్ళు ఆరువరసల రహదారి నిర్మాణంలో భాగంగా శింగలమల మరువ కొమ్మ దగ్గర ఉన్న రహదారి కాదని శివపురం దగ్గర బస్ స్టాప్ ఏర్పాటు చేశారన్నారు. బస్సులు మరువకొమ్మ దగ్గర కాకుండా శివపురం దగ్గర ఆగుతున్నందున రాత్రివూట శింగనమలకు వస్తున్నటువంటి మహిళలు, వృద్ధులు వికలాంగులు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, శింగనమల నియోజకవర్గం ప్రధాన కేంద్రం కావడం వలన ఆరు మండలాల నుంచి వివిధ రకాల పనుల నిమిత్తం శింగనమలకు రావడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, శింగనమల నియోజవర్గ కేంద్రానికి మరవకొమ్మ దగ్గర ఎప్పటిలాగే బస్సులు ఆపే విధంగా ఏర్పాటు చేసి ఆరు వరసల రోడ్డుపై ఫ్లై ఓవర్ నిర్మించాలని శింగనమల ప్రజలు సోమవారం తహసిల్దార్ బ్రహ్మయ్యకు ఎంపీడీవో నిర్మల కుమారి కి వినతి పత్రం అందించారు.

ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండలంలోని ఉపాధి హామీ సిబ్బందికి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం, పొలంగట్లపై మొక్కలు నాటడం, మొదలగు పథకంలో ఉన్నవాటి గురించి ఎంపీడీవో రైతులకు అవగాహన కల్పించారు. ఎక్కువ మంది వీటిని ఉపయోగించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శిలతో కూడా సమీక్ష సమావేశం నిర్వహించి అందులో ప్రభుత్వం ద్వారా అమలు పరుచుచున్న వివిధ ప్రభుత్వ పథకాలు, పంచాయతీ పాలన గురించి సమీక్షించారు.కార్యక్రమంలో ఎంపీడీవో జి.లక్ష్మీనరసింహ, విస్తరణ అధికారి కమక్క, వ్యవసాయ అధికారి సుజీత, ఏపీఓ సుజాత, ఏఇ పార్థసారథి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివ కుమార్, హౌసింగ్ ఏఇ జమీల్ భాష, ఈసీ విజయ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, టిఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పాలనలో తమకు వంతు సహకారం అందిస్తాం

విశాలాంధ్ర-రాప్తాడు: మండల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులోతమ వంతు సహకారం అందిస్తామని టీడీపీ కన్వీనర్ పంపు కొండప్ప తెలిపారు. రాప్తాడు ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మికి సర్పంచు సాకే తిరుపాలు, సుబ్బరాయుడుతో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణాలకు స్థలాలు చూపండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణాల కు స్థలాలు చూపించాలని ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న పేర్కొన్నారు. సోమవారం ఉరవకొండ మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహబూబ్‌బాషకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోనివై.రాంపురం,రాకెట్ల,మోపిడి,నెరమెట్ల,ఆమిద్యాల,నింబగల్లు,తదితర గ్రామాలకు ఎస్సీ కమ్యూనిటీ భావనాలు నిర్మించేందుకు ఎస్సీ కాలనీలో ప్రభుత్వ స్థలాలు చూపించాలన్నారు. ప్రభుత్వ స్థలాలు గుర్తించడంలో ఆలతత్వం చూపకుండా వీలైనంత తొందరలో నివేదికల సిద్ధం చేయాలని కోరారు. ఎమ్మార్వో స్పందిస్తూ ఆయా గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు సర్వే చేసి నివేదికలను సాంఘిక సంక్షేమ శాఖ డిడి కార్యాలయానికి పంపుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బళ్లారి ఎర్రి స్వామి,మోపిడి వన్నూరు స్వామి,రమేష్,గోవిందమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి గా దర్శనమిచ్చిన ఉదవేలక్ష్మీ అమ్మవారు

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం పెన్న హొబిలంలో స్వయంభువుగా వెలసిన శ్రీఉదవేలక్ష్మీ దేవి అమ్మవారు శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు బాలాజీ స్వామి అమ్మవారి మూలవిరాట్‌కు తిరుమంజన అభిషేకం, శ్రీచక్రార్చన మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా జరిపారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

చేనేత కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు, చేనేత కార్మికులతో కలిసి సోమవారం తహాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీలు మాట్లాడుతూ చేనేత కార్మికులు పరిస్థితి రాను రాను అగమ్య గోచరంగా తయారయిందని, దేవంలో వ్యవసాయం తర్వాత చేనేతరంగం రెండవ అతి పెద్ద రంగం అయినా ప్రభుత్వాలు ఏమాత్రం చేనేతరంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు. చేనేతముడి సరుకులు, చీరలు పైన జీఎస్టి వేయడం వలన కార్మికులు తీవ్ర నష్టపోతున్నారన్నారు. మరో పక్క పవర్‌లూమ్స్‌తో చేనేత కార్మికులు పరిస్థితి ఇంకా దయనీయంగా తయారయిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రతి చేనేత కార్మికునికి సంవత్సరానికి నేతన్న నేస్తం పథకం ద్వారా రూ.20వేలు ఇచ్చిన ఈప్రభుత్వం రూ.36వేలులకు పెంచి నేతన్న నేస్తం పథకమును పునరుద్దరించాలని, ప్రతి చేనేత కార్మికుడికి చేనేత గుర్తింపుకార్డు ద్వారా ముద్ర రుణాలు లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. చేనేత కార్మిక కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని, చేనేత కార్మికులకు ఇచ్చిన రుణాలన్ని మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. వెంటనే చేనేత కార్మిక సమస్యలను పరిష్కారం చేసి ఆత్మహత్యలు నుండి కాపాడాలని సీపీఐ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహాసీల్దార్ ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఒబిరెడ్డి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సీపీఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, చేనేత మండల కార్యదర్శి బందారు రాఘవ, సీపీఐ నాయకులు చిన్న కుల్లాయిరెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు ఆదినారాయణయాదవ్, సీపీఐ నాయకులు వెంకటస్వామి, ఆంజినేయులు, వెంగమనాయుడు, కాలనీ నేతన్నలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా కారుణ్య నియామకాలు చేపట్టాలి జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: కారుణ్య నియామకాలు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కారుణ్య నియామకాలు, స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ చట్టం కింద నియామకాలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కారుణ్య నియామకాలు, స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్, ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ చట్టం కింద నియామకాలు, బ్యాక్ లాగ్ పోస్టులు, పిహెచ్ కేటగిరీల కింద వేగవంతంగా నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా నియామకాలకు సంబంధించి నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలతో రిపోర్టులను తెప్పించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిఎం మరియు ఇంచార్జి డిఆర్ఓ రమేష్ రెడ్డి, ఏపిఈడబ్ల్యూఐడిసి ఈఈ రమణారెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ వసంతలత, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, కలెక్టరేట్ ఏ సెక్షన్ డిటీలు ఆంజనేయులు, లీలాకాంత్, కలెక్టరేట్ సీనియర్ సహాయకులు హుమేరా, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే పేరుతో ప్రజల్లోకి ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ఆయనే ప్రతి ఇంటి వద్దకి వెళ్లే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే పేరుతో కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. నగరంలోని కమలానగర్ లో ఉదయం 7 గంటల నుంచి పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులతో కలసి ఆయన పర్యటించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ప్రజలు కూడా తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం పై ఎక్కువగా ఫిర్యాదులు రాగా దీనిపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బంది ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు డ్రైనేజీ, తాగునీటి వంటి సమస్యలు కూడా ఉన్నాయని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఇది నిరంతరం జరిగే కార్యక్రమం అని ఆయన తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలిస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని దగ్గుపాటి అన్నారు. నగరంలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని.. దీనికి ఏకైక పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మాత్రమేనన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డిపిఆర్ లు కూడా సిద్ధం చేసినట్లు చెప్పారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బీసీ సెల్ రాష్ట్ర నాయకుడు దలవాయి వెంకటనారాయణ, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, దాడి చంద్ర, దాడిరమేష్, రమణ సికిందర్, మణెమ్మ, ముస్తాక్, సురేష్, బిజెపి నాయకురాలు లక్ష్మీదేవి, టిడిపి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అన్నపూర అలంకరణలో కన్యకాపరమేశ్వరి

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు సోమవారం అన్నపూర దేవిగా దర్శనమిచ్చారు.ప్రాతఃకాలంనే అభిషేక పూజలు చేశారు. మహిళలు కుంకుమ అర్చన చేశారు. లలిత సహస్ర నామ పారాయణం పఠనం చేశారు. మహిళలు భక్తి గీతాలు ఆలపించారు. నిత్యానందకరి వరబయాకరి సౌందర్య రత్నాకరీ అంటూ అమ్మను ప్రార్థిస్తే అన్నానికి లోటు ఉండదని హిందూ ధర్మ ఆచరణతోపాటు భక్తుల నమ్మకం.ఆర్యవైశ్యులు అన్నప్రసాదాలు వితరణ చేశారు. దైవ భక్తి గీతాలు ఆలపించిన వారికి బహుమతులు ప్రధానం ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహకులు అందించారు.

ప్రజా ఫిర్యాదులను ప్రధాన్యతగా పరిష్కరించండి...జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులకు ప్రధాన్యతగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరిగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 99పిటషన్లు జిల్లా ఎస్పీ ప్రజల నుండి స్వీకరించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమాని జిల్లా నలమూలల నుండి ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ ఫిటిషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడిక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్‌చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, బార్యభర్తల గొడవలు, రస్తా వివాదాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు మహిళా డిఎస్పీ ఎస్.మహబూబ్‌బాషా ప్రజల నుండి పిటీషన్లు స్వీకరించారు.

జిబిసి కాలువకు పడిన గండిని మరమ్మత్తులు చేసిన అధికారులు

విశాలాంధ్ర-ఉరవకొండ: గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ 28.5 కిలోమీటర్ డోనేకల్లు గ్రామం వద్ద గత రెండు రోజుల క్రితం బ్రిడ్జి కాంక్రీట్ బెడ్ కూలిపోవడంతో సాగు నీరు వృధాగా పోతుండడంతో ఈ విషయాన్ని రైతులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి అధికారులతో మాట్లాడి తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించడంతో సోమవారం అధికారులు హుటాహుటిన మరమ్మతులు చేపట్టి నీటి వృధాని అరికట్టారు.

త్వరతిగతిన ఆర్జీలు పరిష్కరించాలి జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: నగరంలోని డిఆర్డిఏ కార్యాయంలో సోమవారం అనంతపురం అర్బన్, రూరల్ మండలాలనికి సంబంధించి ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి 40ఆర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సంరద్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన ఆర్జీలు త్వరిగతిన నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రత్యేక దృష్టిసారించి సకాలంలో ఆర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి ఆలస్యం ఉండరాదని, అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఆర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆర్డీవో వసంతబాబు, తహాసీల్దార్లు మోహన్‌రావు, హరికుమార్, వివిధశాఖల మండల అధికారులు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన ఎంపీ అంబికా

విశాలాంధ్ర-గుత్తి: మండలం సోమవారం ఊబిచెర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త జయరాం రోడ్డు ప్రమాదంలో గాయపడి గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ ఎంపీ అంభికా లక్ష్మీనారాయణ ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరించిన సీఐగా సత్యబాబు

విశాలాంధ్ర- పుట్లూరు: పుట్లూరు సర్కిల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యం సాధారణ బదిలీలల్లో భాగంగా అనంతపురం విఆర్‌కు వెళ్లగా చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న సీఐ సత్యబాబు బదిలీపై అనంతపురం జిల్లా పుట్లూరు కు రావడం జరిగింది. మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ చేసి పుట్లూరు సర్కిల్ సీఐగా సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందరరేగా సీఐ సత్యబాబు మాట్లాడుతూ సాధారణ బదిలీలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా నుంచి బదిలీపై అనంతపురం జిల్లా పుట్లూరుకు రావడం జరిగిందన్నారు. తన పరిధిలో ఉన్న మండలాలలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పర్యవేక్షణ చేస్తానని అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

ఎంపీడీవో దాసనాయక్ బాధ్యతలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రంలో సోమవారం బాధ్యతలు స్వీకరించిన దాస నాయక్‌ని మర్యాద పూర్వకగ మండల్ కన్వీనర్ యూ. హనుమత రెడ్డి శాలువా కప్పి పూలమాల వేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మా కాసి వెంకటేష్, నాగలాపురం గ్రామ టీడీపి లీడర్స్ అయిన యువ నాయకుడు గోవింద, తిమ్మయ్య, మాజీ. ఎంపీటీసీ వెంకటేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

14న పంపనూరు ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండలం , పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 14 సోమవారం ఉదయం 9 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఈవో బాబు తెలిపారు. హిందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కింపబడును. ఈ కార్యక్రమంలో పాల్గొనువారు సాంప్రదాయ దుస్తులు (పంచ ,కండువా) ధరించి పాల్గొనవలసినదిగా ఆయన కోరారు.

వాటర్‌షెడ్ ఛైర్మన్‌గా బొజ్జన్న

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: మండల పరిధిలోని గోళ్ళ పంచాయతీ వాటర్‌షెడ్ ఛైర్మన్ గోళ్ళ బొజ్జన్న సోమవారం ఎన్నికయ్యారు. శాసన సభ్యులు అమిలిని సురేంద్ర బాబు, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున,పాపం పల్లి రామాంజనేయులు ప్రజా వేదికలో సమావేశం ఏర్పాటు చేసి ఆ గ్రామ ప్రజలతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన ఛైర్మన్ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు, పార్టీకిచెడ్డ పేరు లేకుండా పనిచేస్తానని వారు హామీ ఇచ్చారు.రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ పదవిని సద్వినియోగం చేసుకొని రైతులకు న్యాయం చేస్తానని అంతేకాకుండా పార్టీలో పతీతంగా గ్రామ అభివృద్ధికి పాటుపడతానన్నారు.

e-Procurement Tender Notice

Tender notice no.04/2024-25/E1 to 09/2024-25/E1, General Funds

Name of scheme	Municipal General Funds
No. Of works	6 Nos
Works	Conservative Articles, Municipal Tractor & Compactor Repair, Bleaching, lime powder
Total Estimated Amount	10.3 Lak
Name and Addresses of Concerned Officer	Municipal Commissioner, Kalyanadurgam Municipality, Kalyanadurgam. (Further Details can beem Seen@ e-procurement market place at www.tender.eprocurement.gov.in)

Sd // Vamsi Krishna Bhargava
Municipal commissioner
Kalyanadurgam Municipality

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు,మంగళవారం 08, అక్టోబరు 2024

కనిశెట్టిపల్లిలో పట్టపగలే చోరీ

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల పరిధిలోని కోడూరు పంచాయితీ మజరా కనిశెట్టిపల్లిలో శారధమ్మ,కృష్ణమూర్తి గృహంలో సోమవారం పట్టపగలే చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు శారదమ్మ కృష్ణమూర్తి ఇరువురు దసరాపండుగను పురుస్కరించుకొని వరుసగా సెలవులు ఇస్తారని నెపంతో ఆదివారం కూడా పనిచేయాలనడంతో ఓ ప్రైవేట్ సంస్థలో పని కోసం వెళ్లగా ఇదే అదునుగా చేసుకొని గుర్తు తెలియని వ్యక్తులు వారి గృహంలో చొరబడి పది తులాల బంగారు, రూ.50 వేలు నగదు అపహరించినట్లు వారు ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తహసీల్దార్‌ను కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-తలుపుల: బదిలీల్లోభాగంగా మండల తహసీల్దార్‌గా రెడ్డి శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం సీపీఐ మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిలర్ సభ్యులు హసన్, ఎల్.వి.రమణ, మండల సహాయ కార్యదర్శి సిద్దయ్య, విద్యార్థి విభాగం నాయకుడు అశోక్ తదితర కార్యకర్తలు తహసీల్దార్ రెడ్డిశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తలుపుల మండలానికి సంబంధించిన పలు సమస్యలు తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లారు. అందుకు తహసీల్దారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అంతకుముందు సీపీఐ నేతలు తహసీల్దారును ఘనంగా సత్కరించి సన్మానించారు.

దాడులు ఆపాలంటూ సీపీఐ..ఏఐటీయూసీ శాంతి ర్యాలీ

ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-హిందూపురం: పట్టణంలో గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని వామపక్ష పార్టీల రాష్ట్ర పిలుపులో భాగంగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరయ్యారు.ర్యాలీ అనంతరం సీపీఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని ప్రపంచశాంతి వర్ధిల్లాలని యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ నినాదాలు చేశారు. దాదాపు 42,000 మంది పిల్లలు, మహిళలు ఈ యుద్ధం వల్ల చనిపోయారని, నేటికీ ఇజ్రాయిల్ ఈ యుద్ధాన్ని ప్రారంభించి సంవత్సరం అయినదని, వామపక్ష పార్టీల రాష్ట్ర పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి బాబు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు సమీవుల్లా, గంగాధర, కమల్ భాష, నౌషాద్, సహాయ కార్యదర్శులు ముత్యాలప్ప, జిలాన్, లింగప్ప, జియ, కిరణ్, చాంద్ భాషా, గౌస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాపను వదిలి వెళ్లిన ఆమె ఆచూకి లభ్యం...

విశాలాంధ్ర-కదిరి: స్థానిక స్టాండ్‌లో పాపను ఆదివారం వదిలి వెళ్లిన ఆమె ఆచూకి తెలిసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు. గుమ్మఘట్టమండలం గలగలకి చెందిన వ్యక్తితో జ్యోతికి వివాహమైంది. ఇద్దరు పిల్లలు పుట్టిన అనంతరం భర్త మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అత్త మామలు వీరి బాగోగులు చూసుకుంటున్న సమయంలో బెంగళూరు దొడ్డ బలాలపూర్ దగ్గర గల బేతం గ్రామానికి చెందిన కుమార్ అనే వ్యక్తిని వివాహం చేసుకోగా పాప పుట్టడము జరిగిందని, తరువాత భర్త వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక కదిరిలో పనిచేసుకొని బ్రతకాలన్న ఆశతో వచ్చిన ఆమె మనసు మార్చుకొని చనిపోవాలన్న ఉద్దేశంతో పాపను బస్టాండ్ లో ఉన్న ఆమెకు అప్పగించి బయటకు వెళ్ళి చనిపోయే ధైర్యం లేక చుట్టుపక్కల తిరుగుతూ ఉండగా పోలీసులకు రాబడిన సమాచారం మేరకు ఆమెను గుర్తించి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి తగిన కౌన్సిలింగ్ ఇచ్చి ఆమె బంధువులకు సమాచారం ఇచ్చినట్లు సీఐ తెలిపారు. పాప సంరక్షణ కొరకు పుట్టపర్తిలోని శిశు విహార్‌కు పంపినట్లు తెలిపారు.

ఏంపీడీవోకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-ఓబుళ దేవర చెరువు: ఓడిసి మండల పరిషత్ అధికారిగా రాబర్ట్‌విల్సన్ బాధ్యతలు చేపట్టడంతో సోమవారం వివిధ పార్టీల నాయకులు పెద్దసంఖ్యలో కార్యాయలంలో ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు పిట్టా ఓబుళరెడ్డి, మాజీ కన్వీనర్లు రాజారెడ్డి, రామానాయుడు, బోయపల్లి శివారెడ్డి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆంజినప్ప, అంజిరెడ్డి, సాంబశివారెడ్డి, కాంట్రాక్టరు రంగారెడ్డి, చౌటక్రిష్టప్ప, సున్నంపల్లి రంగారెడ్డి, అశ్వర్థప్ప, హరికృష్ణ, రాజశేఖర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఈవోఆర్డీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మండల ఈవోఆర్డీగా నటరాజు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఈఓఆర్డీ బదిలీపై వెళ్లడంతో ఇక్కడ ఖాళీ ఏర్పడింది. హిందూపురం రూరల్‌లో పనిచేస్తున్న ఈయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పంచాయితీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నార. అనంతరం ఆయన్ని పలువురు పంచాయితీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

కంపోస్టు తయారీకి వానపాముల కొనుగోలు

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల పరిధిలోని కోడూరు పంచాయితీలో సోమవా రం సర్పంచ్ మురళి ఆధ్వర్యంలో కార్యద ర్శి భాస్కర్ కాంపోస్టు తయారీకి వాన పా ములు కొనుగోలు చే శారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పరచడంతో పాటు వచ్చిన వ్యర్థాలను డంపుచేసి, వాటి ద్వారా కాంపోస్ట్ తయారు చేసి గ్రామ పంచాయితీకి ఆదాయం సమకూర్చాలనే దృఢ సం కల్పంతో వానాములు కొనుగోలు చేశామన్నారు. షెడ్లలోని తొట్టెలలో వర్మీకంపోస్ట్ తయారీ చేసి చౌకధరకే రైతులకు కాంపోస్టును అందిం చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన కమిషనర్

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా ప్రమోద్ కుమార్ సోమవారం రాత్రి 7 గంటలకు పదవి బాధ్యతను స్వీకరించారు. గతంలో ఉన్న మల్లికార్జున పొద్దుటూరుకు బదిలీ కావడం జరిగింది. వారి స్థానంలో జమ్మలమడుగు కమిషనర్ ప్రమోద్ కుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులను జారీ చేసింది. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ అభివృద్ధికి తనవంతుగా కృషిచేసి, అభివృద్ధి బాటలో నడుపుతారని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

ప్రజా సమస్యలు పరిస్కారం వేదికకు అధికారుల డుమ్మా

విశాలాంధ్ర-కదిరి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పలువురు అధికారులు ముమ్మాకొట్టారు. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో వెంకట సన్యాసిశర్మ, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో పోలప్ప, డిఆర్‌డిఏఏపిఎం శారద పాల్గొన్నారు. ఉదయం 11గంటలు అవుతున్నా కొన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఇలా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మహా లక్ష్మీదేవిగా లేపాక్షి దుర్గమ్మ

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షి దుర్గ వీరభద్రస్వామి ఆలయంలో సోమవారం మహాలక్ష్మీదేవి అలంకరణలో లేపాక్షి దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారికి సుప్రబాత సేవ, సప్తశతి పారాయణం. రుద్రాభిషేకం, చక్రార్చన విశేష పూజా అలంకరణలు. నీరాజం, అష్టవధానసేవ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో పూజలకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలతో పాటు నిర్మాణాలు చేపట్టాలి-సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-నల్లమాడ: మండల పరిధిలోని పోతులయ్య కుంట సమీపంలోని గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వే నెంబర్ 52లో దాదాపు 1200 మందికి గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీ నిర్మాణం కోసం లేవుట్ వేసి ఇంటిపట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టలేదని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సునీతకు సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి ఆంజినేయులు, సీపీఐ మండల కార్యదర్శి వలపి వెంకటనారాయణలు మాట్లాడుతూ గత వైయస్ఆర్‌సిపి ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికి ఇంటి స్థలాలు మంజూరు చేశారని, వాటి పక్కా గృహాలు నిర్మించలేదని వాపోయారు. లేఅవుట్‌లో ఎక్కడ ప్లాట్ లబ్దిదారులకు కేటాయించారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఇంటిస్థలాల లేవుట్ చదును చేయడానికి దాదాపు రూ.లక్షల రూపాయలు వరకు ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసిందన్నారు. పేదలకు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి ఇవ్వకుండా లబ్దిదారులను మోసం చేశారన్నారు. చాలా మంది లబ్దిదారులు సొంత ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లబ్దిదారులకు రెండు సెంట్లు స్థలం కేటాయించి పక్కాగృహాలు కేటాయించాలని కోరారు.స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు తెలియజేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర, సీపీఐ నాయకులు నాగేంద్ర, ఆదిలక్ష్మి, గంగాధర్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడదపై గొర్రెల కాపర్లు ఎంపీడీవోకు వినతి

విశాలాంధ్ర-తలుపుల: మండల కేంద్రంలో భయాందోళనలో గొర్రెల కాపర్లు కొండ, గుట్టల్లో మేకలు, గొర్రెలు మేత కోసం అడవికి తీసుకెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నట్లు బురుజుపల్లి పూలబజార్, గుడిబాయి బజార్ గ్రామస్థులు వాపోయారు. సోమావరం ఎంపీడీవో రామానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ తమకు మేకలు, గొర్రెలతో జీవనోపాధితో జీవనం సాగిస్తున్నామని, వాటిని అకాలంగా కొండా గుట్టలకు మేతకు వెళితే కుక్కలు, మేకలు, గొర్రెలను చంపితింటున్నాయని ఇలా చేస్తుంటే తాము జీవనోపాధి కోల్పొతామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధించిన మేకలు, గొర్రెలపై దాడి చేస్తున్న కుక్కల నుండి జంతువులను కాపాడాలని అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఉపాధి హామీలో అవకతవకలు పాల్పడితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-కదిరి: ఉపాధి హామీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎంపీడీవో పోలప్ప సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం కదిరి రూరల్ పరిధిలోని బత్తలపల్లి ఏరియాలో ఉపాధి పనుల పరిశీలన చేశారు. అనంతరం బ్రాహ్మణపలిలకి చెందిన లక్ష్మిదేవి పొలంలో మామిడి మొక్కల కోసం తీస్తున్న గుంతలను పరిశీలన చేశారు. ఉపాధి కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మస్టర్లకు క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని విద్యుత్ శాఖ నూతన ఏఈగా నిజాముద్దీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ చాంద్ భాష బదిలీ కావడంతో కొన్ని నెలలుగా మండలంలోని రైతులు ఏఈ లేక విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఈ సందరేగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

విగ్రహాల చోరీ నిందితుల అరెస్టు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని తుమ్మల కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 27.08.24న చోరీ కాబడిన శ్రీవేంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహం, పద్మావతి అమ్మవారి పంచలోహ విగ్రహం, వెండి గొడుగు ఒకటి, వెండి ముఖ కవచం ను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమడగూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ,హెడ్-కానిస్టేబుల్ పి. సూర్యనారాయణ, కానిస్టేబుళ్లు విజయ భాస్కర్,తాజ్‌ల తనిఖిలో వెంకటనారాయణపల్లి క్రాస్ వద్ద ముద్దాయిలు నగిరిగిరి గంగరాజు కొత్త నిడిమామిడి గ్రామం, చెడిపోతుల నాగరాజు అను ముద్దాయిలను అరెస్టు చేసి చోరీ కాబడి విగ్రహాలను, వెండి వస్తువులను స్వాదీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం కదిరి కోర్ట్ కి తరలించడం అయిందని ఎస్సై తెలిపారు.

కేంకరలో రేషన్ షాపు ప్రారంభం

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని పి.బ్యాడిగెర గ్రామపంచాయితీ కేంకర గ్రామం లోని రేషన్ షాపును తెలుగు దేశం పార్టీ నాయకులు సోమవారం ప్రారంభించారు. మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమాల తిప్పే స్వామి మండల జడ్పీటిసి ఉమేష్ మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో కేంకర గ్రామంలో ప్రభుత్వ రేషన్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వన్నెష్ గౌడ్ రాజు, మాజీ సర్పంచ్ మంజన్న, చౌడప్ప, వర్ధన్, అంజినప్ప, హనుమప్ప, రాజన్న, దేవరాజు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి- మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గంలోని ఐదు మండలాల వైద్యులతో ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్రబీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖమంత్రి సవిత సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులలకు తెలుపుతూ సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ,ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందించాలని, ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

భాధ్యతలు స్వీకరించిన ఈవోపీఆర్డీ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల ఈవో పిఆర్డిగా శివన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈవో ఆర్డీగా పనిచేస్తున్న సుధాకర్ పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా లేపాక్షి ఈ ఓఆర్ డి గా పనిచేస్తున్న శివన్న ను గోరంట్లకి బదిలీ చేశారు దీంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

మల్లాపల్లి చెరువుకు గండి..పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

విశాలాంధ్ర-గోరంట్ల: మల్లాపల్లి చెరువు కు గండిపడడంతో నీరు వృధాగా వెళుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాలసముద్రం, కాటేపల్లి, దేవుల చెరువు, రాగి మాకులపల్లి చెరువులు నిండి మరువలుపారుతుండడంతో ఆ నీరంతా మల్లాపల్లి చెరువుకు చేరుతోంది. దీంతో మల్లాపల్లి చెరువు పూర్తిగా నిండి తూము వద్ద పెద్ద గండి పడటంతో మీరు వృధాగా వెళుతుందని వెంటనే తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ తో పాటు ఫిరోజ్ భాష,సర్పంచ్ శివానంద తదితరులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వెంటనే తహసిల్దార్ మారుతికు సమాచారం అందించారు. దీంతో తాహసిల్దార్ మల్లాపల్లి చెరువు వద్దకు వెళ్లి సంచులను తెప్పించి, ఇసుక మూటలను వేయించి,తాత్కాలిక చర్యలు చేపట్టారు. అలాగే ఇరిగేషన్ అధికారుల ద్వారా పూర్తిస్థాయిలో గండిని పూడ్చి నీటిని కాపాడుతామని తూము వద్ద చెరువు కట్ట తెగిపోకుండా భద్రతా చర్యలు చేపడతామని తహసిల్దార్ రైతులకు హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవిందనాయక్ తెలిపారు. సోమవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా మద్యం దుకాణాలకు దరఖాస్తులు పక్రియ కొనసాగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 87 షాపులు ఉండగా ఇప్పటివరకు కేవలం 219 టెండర్లు మాత్రమే దాఖలు అయ్యాయన్నారు. దరఖాస్తు దాఖలకు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉందన్నారు. ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధుల పేరు చెబుతూ కొంతమంది అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని అలాంటి ప్రచారాన్ని నమ్మకుండా టెండర్లు నిరభయంగా దాఖలు చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఎటువంటి అపోహలు తావు లేకుండా ప్రత్యక్షంగా ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని మద్యం టెండర్లు దాఖలు చేయవచ్చునని ఆయన తెలిపారు. అదేవిధంగా టెండర్లు జిల్లాలో ఎక్కడి నుంచి అయినా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి కానీ లేక ఆన్ లైన్ ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏ ఈ ఎస్ నరసింహులు మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎవరైనా దరఖాస్తు చేసుకోవడానికి ముందుకు రావచ్చు అన్నారు. ఇప్పటివరకు దాఖలైన దరఖాస్తులతో పాటు రాబోయే రెండు మూడు రోజులలో ఇంకా దరఖాస్తులు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

అసోసియేషన్ పేరుతో అనేక ఆక్రమాలు.. బాధితులు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ప్లంబర్ అండ్ అసోసియేషన్ 107 మంది లీడర్లు,, వైస్ ప్రెసిడెంట్ సురేంద్ర, రాజు అయిన వీరు అసోసియేషన్ను అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ అసోసియేషన్కు రెండు ఎకరాల స్థలం ఇవ్వడం జరిగిందని, ఇందులో అక్రమ లేఅవుట్లు వేసి, పేరుకు ఎలక్ట్రీషియన్ పేరు పెట్టుకొని, అనేక బినామీ పేర్లతో ప్లాట్ ఐదు లేదా పది లక్షలకు అమ్ముకుంటూ అక్రమ సంపాదనకు తెరతీయడం జరిగిందని తెలిపారు. వీరు గతంలో వైసిపి వారిని అడ్డం పెట్టుకొని అప్పటి తాసిల్దార్ తో కలిసి దొంగ పట్టాలను తయారుచేసి అక్రమంగా పునాదులు నిర్మించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అప్పటి ఎమ్మార్వోకి పది లక్షలు లంచం ఇచ్చి వైసిపి ను అడ్డం పెట్టుకొని అనేక ఆక్రమాలు కూడా చేయడం జరిగిందన్నారు. తదుపరి మరి కొంతమంది టీడీపీ లీడర్లు అండతో వారు కూడా డబ్బులు ప్లాట్లు ఇచ్చి టిడిపి కార్యకర్తల మీద కేసులు పెట్టడం జరిగిందన్నారు. అందువలన ఈ ఆక్రమాలకు అడ్డుకట్ట వేసి మా కార్మిక సోదరులకు న్యాయం చేయవలసినదిగా ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ కే. తాజావుద్దీన్, ఎం. కృష్ణ మూర్తి, ఎస్. బాబావాలి ఎస్.. లచ్చి, బి. రామసుబ్బయ్య, టి. శ్రీరాములు, ఎస్ మసూద్, కేఎం గౌస్, కె నూరుద్దీన్, ఎస్ నూర్ మొహమ్మద్, ఎం దాదా పీర్, పి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో చేపలు పెంపకానికి నేడు వేలం పాట

విశాలాంధ్ర-అగళి: మండల పరిధిలోని కోమరెపల్లి గ్రామ పంచాయతీ చెరువులో చేపలు పెంపకానికి మంగళవారం చెరువు కట్ట దగ్గర ఉన్నా ఆంజినేయ స్వామి ఆలయం వద్ద వేలం పాట చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమ్య తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.5 వేలు దరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. చెరువు లో చేపలు పెంపకాన్ని దక్కించుకొన్నవారు అదే రోజూ పూర్తిస్థాయి మొత్తాన్ని చెల్లించాలన్నారు.

మహేశ్వరి అమ్మవారిని మహా చండీ దేవిగా అలంకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని చంద్రగిరిలో వెలసిన శ్రీగిరిశక్తిపీఠంలో మహేశ్వరి దేవి అమ్మవారిని సోమవారం మహా చండీ దేవిగా అలంకరణ చేసి, గణపతి పూజ ,స్కంద మాతా దేవి కలశారాధన, పుష్పాలంకరణ చండీ హెూమం అమ్మవారి ఉయ్యాల సేవ మహా మంగళహారతి తీర్థప్రసాద అన్నదాన వినియోగ కార్యక్రమాలను నిర్వహించామని శ్రీగిరి శక్తి పీఠం వ్యవస్థాపకులు దేవేంద్ర స్వామి తెలిపారు.

వేడుకగా సాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: కొత్తపేటలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు ఐదో రోజు ధనలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు, అనిల్ కుమార్ ఆచార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ, ట్రస్ట్ సభ్యులు మెటికలకుల్లాయప్ప, శంకర సంజీవులు, దత్త సాంబశివ, రంగా శ్రీనివాసులు, గుత్తి రామాంజనేయులు, నాగప్ప, సాగా సురేష్ తదితరులు పాల్గొన్నారు. రామ్ నగర్‌లోని చౌడేశ్వరీదేవి అమ్మవారు అన్నపూర్ణేశ్వరిదేవిగా దర్శనమిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షులురామకృష్ణ, పూజారి గంగా ప్రసాద్, బాలు, పెద్ద వెంకటేష్, రంగయ్య వరదరాజులు, మారుతికుమార్, చింత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్‌లోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరీదేవి గానూ.. అధ్యక్షులు రంగం ఆదినారాయణ, కార్యదర్శి నీలూరి నారాయణస్వామి, కోశాధికారి లక్ష్మీనరసింహులు, తదితర కమిటీ సభ్యులు భక్తాదులు పాల్గొన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు ఉదయం కన్యాకుమారి దేవి సాయంత్రం అన్నపూర్ణేశ్వరీ దేవి అలంకారంలో భక్తులను కనువిందు చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరి రమణయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ గుప్తా కార్యదర్శి తబ్బిల శ్రీనివాసులు, ఆలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస ప్రసాద్‌తో పాటు అనుబంధ సంఘం ఆర్యవైశ్యలు, భక్తాదులో పాల్గొన్నారు. శ్రీశాంత కళా చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు గౌరీదేవిగా దర్శనమిచ్చారు. లక్ష్మీ నగర్-రాజేంద్రనగర్‌లోని శ్రీ రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు అన్నపూరేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. టీచర్స్ కాలనీలోని శ్రీమహాలక్ష్మి చౌడేశ్వరి దేవి ఆలయంమలో అమ్మవారు స్కందామాతదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పుట్లమాంబ దేవి ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణములో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ గిర్రాజు ప్రసాద్, గిర్రాజు నగేష్, కోటమ్ రవి తదితరులు పాల్గొన్నారు. శివానగర్, కేశవ నగర్‌ల్లోని శ్రీవిజయ చౌడేశ్వరిదేవి ఆలయంలో అన్నపూర్ణేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సేవా కార్యకర్తలు పాల్గొన్నారు శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో అమ్మవారు రంగనాయకుల స్వామి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. శాశ్వత వంశపారంపర్య ఉభ య దాతలు జగ్గా వంశీయులు నిర్వహించారు. దుర్గమ్మతల్లి ఆలయంలో అమ్మవారు పార్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.గుడ్డి బావి వీధిలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయములో స్వామి వారు గజేంద్ర మోక్ష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, చెన్నం శెట్టి రమేష్ కుమార్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, అర్చకులు రాజేష్ ఆచార్యులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge
Dharmavaram

E.P. 1/2000 O.S. 120/2018

Between:
బి.షామీర్ అహమ్మద్ తండ్రి బి.బషీర్ అహమ్మద్
డోనెం: 27/169-2, దుర్గానగర్,ధర్మవరం
(అర్జీదారుడు (డి.హెచ్.ఆర్)

V/S

షేక్ షరీఫా భర్త షేక్ నజీర్ సాబ్
డోనెం: 24/650, సిద్ధయ్యగుట్ట,ధర్మవరం
(రెస్పాండెంట్ (జె.డి.ఆర్)

వేలం ప్రకటన

పైనెంబరులో అర్జీదారుడు రెస్పాండెంటుకు ఇవ్వవలసిన బాకీకి గాను దావా వేసి రెస్పాండెంటు యొక్క షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం కోరినాడు. వేలం వాయిదా 28-10-2024వ తేదీన యున్నది. ఎవరైన సదరుఆస్తిని కొనదలచుకున్నవారు 28-10-2024వ తేదీన ఉదయం 10 గంటలకు వచ్చి కోర్టు వారి షరతులకు లోబడి వేలం పాడవలసియున్నది. ఇందు మూలముగా తెలుపడమైనది.

షెడ్యూలు

పుట్టపర్తి రి.డి. ధర్మవరము ఎస్.ఆర్.డి.కి చెందిన ధర్మవరము మున్సిపల్ ఏరియా, సిద్ధయ్య గుట్టలో ఇంటి నెంబరు 24-650, అసిస్మెంట్ నెం: 1002014372, సర్వే నెంబరు: 531-1బి విస్తీర్ణము A.C.3.15 సెంట్లు పైకి తూర్పు X పడమర ఉత్తర దిశాన 59 యార్డ్స్ or 18.00 మీటర్లు,
ఉత్తర దక్షిణము 20 అడుగులు or 6.96 మీటర్లు.
దీని కొలతలు తూర్పు X పడమర 59.5 అడుగులు or 18.00 మీటర్లు.
ఉత్తరము X దక్షిణము 18 అడుగులు లేదా 5.50 మీటర్లు

దానికి చెక్‌బంది: తూర్పు : 30 అడుగుల రోడ్డు
దక్షిణము: ఆకుల లింగమయ్య ఆస్తిమరియు వగైరాలు
పడమర :30 అడుగుల వెడల్పు గల రోడ్డు
ఉత్తరము : కె.లక్ష్మి తులసి ఇల్లు
డి.హెచ్.ఆర్.విలువ : 10 లక్షలు
సబ్ రిజిష్టర్ విలువ : రూ. 28,16,000/-

అమీనా విలువ : రూ. 40,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

త

కె.యం.అతావుల్లా
బి.ఎ.ఎల్.ఎల్.బి.
అర్జీదారుని పరం వకీలు
ధర్మవరం
సెల్: 9989240803

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 08, అక్టోబర్ 2024

ఇళ్ల స్థలాల అర్జీలను సత్వరమే పరిష్కారించాలి

విశాలాంధ్ర-గోరంట్ల: మండల పరిధిలోని గోరంట్ల, మండలపల్లి, బూచేపల్లి, గంగంపల్లి, బూదిలి, గంగంపల్లి తాండా తదితర గ్రామాలలో ఇల్లు లేని పేదలు సుమారు 300 మంది గత ఆరు నెలల క్రితం ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని బాధితులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రంను తహసిల్దార్ మారుతికి సమర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఇప్పటివరకు దరఖాస్తుల విచారణ కాని పరిష్కారం గాని చేయలేదన్నారు, దరఖాస్తు దారులందరూ దళిత , గిరిజన మరియు వెనకబడ్డ వర్గాలవారు. గ్రామీణ ప్రాంతాల నుండి పొట్టకూటి కోసం మండల కేంద్రంలో బాడుగ ఇళ్లలో నివాసం అంటూ రోజువారి కూలీలుగా మరియు ఇంటి పనులు ద్వారా ఉపాధి పొందుతూ వచ్చిన అరకొర దాయంతో పిల్లల చదివించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారనీ, పెరుగుతున్న నిత్యావసర ధరలు ఇంటి బాడుగలు భారంగామారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న లేఔట్ లో పేదలన మరిచి నాయకులు వారి బంధువులకు ధారాదత్తం చేశారు. దరఖాస్తు దారుల పట్ల వివక్షమాని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు కాలంలో పేదల కండగా నిలబడే న్యాయం జరిగేంతవరకు వ్యవసాయ కార్మిక సంఘం ఎర్రజెండా అండగా ఉంటుందని పేదలకు భరోసా ఇచ్చారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర్సింపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో పేదలను సమీకరించి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గుడిసెలు వేసి పోరాడుతామని తెలిపారు, తహసిల్దార్ మాట్లాడుతూ ఈనెల చివరికి విచారణ పూర్తి చేసి చట్టబద్ధంగా న్యాయం చేస్తామని తదుపరి చర్యల కోసం నవంబర్ 1వ తేదీన ప్రతినిధులు వచ్చి కలవాలని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు మండల కో కన్వీనర్ రామాంజనేయులు ఇళ్ల స్థలాల దరఖాస్తుదారులు గీతమ్మ, నందిని, రేఖా, ఖైరున్ భీ, హుస్సేన్ భీ, మంజుల, శంకరమ్మ, రూపావతి, సాలమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: గ్రామ స్థాయి నుండి వైసీపీ బలోపేతానికి కృషి చేయడంతోపాటు వైస్ జగన్ మోహన్ రెడ్డిని మళీంల ముఖ్యమంత్రిని చేసుకోవడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని హెచ్ఎవ పల్లి గ్రామంలోని మాజీ మంత్రి హెచ్‌బీ నరసేగౌడ్ స్వగృహం నందు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తిరుపతి లడ్డు విషయంలోనూ రాజకీయం చేస్తున్నారని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇలాంటి రాజకీయాలు చేయడం చంద్రబాబుకి కొత్త ఏమి కాదని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన మేనిఫెస్టో క్యాలెండర్ ను పూర్తిస్థాయిలో అమలు చేసి సంక్షేమ ఫలాలు

ప్రతి ఇంటికి పూర్తిస్థాయిలో అందజేసిన ఘనత వైస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరలకప్ప,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చెర్మన్ డా.నళిని రంగేగౌడ్,వైకాపా మాజీ మండల కన్వీనర్ డాక్టర్.శివప్రసాద్ నాయకులు విజయరంగే గౌడ్,నాగేష్ గౌడ్ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు..

ఎంపీడీఓ వీరరాజుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ వీరరాజు, ఈఓఆర్‌డి శశికళ సోమవారం ఎంపీపీ బొంబాయి ఉమాదేవి బొంబాయి రమేష్ నాయుడు స్వగృహంలో ఘనంగా సన్మానించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఏఓ నాగేశ్వర రెడ్డి, ఇంజనీర్ అసిస్టెంట్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసమే బోరు బావులు

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆదేశాలతో గుడిబండ మండల కేంద్రంలో అలాగే సింగేపల్లి గ్రామాలలో తాగునీటి కోసం బోరు బావులు తవ్వించగా రెండు గ్రామాలలో పుష్కలంగా నీళ్లు రావడంతో గంగ పూజ నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, శివకుమార్, ఎంపీటీసీ వనజ శశిధర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరామప్ప, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జ్ ఏపీఓగా మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామి పథకం ఇన్చార్జి అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్గా మధుసూదన్ రెడ్డి పదవి బాధ్యతలను సోమవారం చేపట్టారు. ఇతను ఉపాధి హామీలో ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అదనంగా ఏపిఓ బాధ్యతలను తీసుకున్నారు. ఇక్కడ ఏపిఓగా పని చేస్తున్న జ్యోతి పుట్టపర్తి ఏపిడిగా పదోన్నతిపై వెళ్లారు.

ఘనంగా లక్ష్మీ రంగనాథ స్వామి నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని నరసాంభూది గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి రంగనాథ స్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి ఏటా నవరాత్రులను పురస్కరించుకొని స్వామి వారికి వివిధ పూల మాలలతో చూడముచ్చటగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవలు పంచామ ృతాభిషేకం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేపట్టారు.

నల్లమాడ మండల ఏపీఎంగా గోపాల్

విశాలాంధ్ర- నల్లమాడ: నల్లమాడ మండల ఏపీఎంగా గోపాల్ సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకల్లు మండలంలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చినట్లు తెలిపారు. నల్లమాడలో విధులు నిర్వహిస్తున్న కె.జయంతి తనకల్లు మండలానికి బదిలీ అయినట్లు తెలిపారు. ప్రజలు, సంఘాలకు అందుబాటులో వుండి సమస్యలు పరిష్కాస్తానని తెలిపారు. చౌడప్ప, రెడ్డి శేఖర్, ఈశ్వంలు రాగానిపల్లి, కురుమాల, శీకివారిపల్లి గ్రామ సంఘాలలో విధులు నిర్వహించడానికి పదవీ బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు.

ఘనంగా విగ్రహా ప్రతిష్ట

విశాలాంధ్ర-నల్లమాడ: మండలంలోని రాగానిపల్లి గ్రామంలోని శివాలయంలో సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా శివ, పార్వతి విగ్రహాల ప్రతిష్ట నిర్వహించారు. అర్చకులు భక్తి శ్రద్ధలతో పూజలు, కాయాకర్పూరాలు పశుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

స్వంత గూటికి చేరిన వైసీపీ కౌన్సిలర్లు

విశాలాంధ్ర - హిందూపురం : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి కౌన్సిలర్లు కొంతమంది తెలుగుదేశం పార్టీలోకి చేరారు. తమ తప్పు తెలుసుకున్న వైసీపీ కౌన్సిలర్లు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్.దీపిక భర్త వేణు రెడ్డి సమక్షంలో మళ్లీ వైసీపీలోకి నలుగురు సోమవారం ఆ పార్టీ కండువా వేసుకున్నారు.

పాలసముద్రంలో నూతన రేషన్ షాప్ ప్రారంభం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని పాలసముద్రం గ్రామంలో చౌకదాన్యపు డిపో నెంబర్ 26 నజ్మా ఇర్షాద్ డీలర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్డుదారులకు రేషన్ సరుకులను పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోబెల్లాలచెరువు చంద్ర, బాలక్రిష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్, నరేష్, నిడిమామిడప్ప, మనోహర్, మూర్తి, సుబ్రహ్మణ్యం, గంగాధర్, కె.జయచంద్ర రెడ్డి, బ్యాంక్ నాగరాజు, అంజినప్ప తదీతరులు పాల్గొన్నారు.

మండల కార్యదర్శి, అధ్యక్షురాలుగా ఏకగ్రీవం

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయ భవనం నందు అమడగూరు మండలంలోని పది పంచాయతీల కార్యదర్శుల ఐక్యత సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పి.మమతను మండల అధ్యక్షురాలుగా, బి.భాస్కర్‌ను ఉపాధ్యక్షులుగా, ట్రెజరీ చంద్ర, కార్యదర్శి రామ లింగా రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సభ్యులు సునియా నరేంద్ర జానకి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు వేగంగా పరిష్కారం చూపించాలి

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 422 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించాలని, ప్రతిరోజు అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో అసైన్ ల్యాండ్స్ ఫ్రీ హెరాల్డ్ పరిశీలన ప్రక్రియ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల భూమికి సంబంధించి ఇప్పటివరకు దాదాపు 23వేల ఎకరాల భూమికి సంబంధించి పూర్తి చేయడం జరిగిందని మిగిలిన పెండింగ్ ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందులో ఎక్కువ సంఖ్యలో కళ్యాణదుర్గం సబ్ డివిజన్ నందు 9,338 పెండింగ్ ఉన్నాయని, దీనిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, తహసీల్దార్ లకు ఆదేశించారు. గ్రామ మండల స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల పంపిణీ జరిగే సమయంలో ఆరాటాలకు ప్రాధాన్యతను ఇవ్వకుండా ఎక్కువమంది ప్రజలతో మమేకమైనట్లుగా, పాల్గొనే విధంగా చూసి ప్రభుత్వ పథకాలు, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి చేరే విధంగా చూడాలన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధికి చేయూతనందిస్తోన్న బ్యాంక్

విశాలాంధ్ర-పామిడి: ద్వాక్రా మహిళా సంఘాల అభివ ృద్ధికి యూనియన్ బ్యాంకు సహాయ సహకారాలు అందిస్తామని ఆ బ్యాంకు మేనేజర్ రామలింగం చౌదరి పేర్కొన్నారు. పామిడి మండలం రామగిరి గ్రామం నందు సోమవారం వెలుగు సంఘ ల మహిళ ల ఆధ్వర్యంలో మహిళా సంఘాల అభివ ృద్ధి కోసం ఏర్పాటుచేసిన సభకి ముఖ్యఅతిథిగా పామిడి యూనియన్ బ్యాంకు మేనేజర్ రామలింగం చౌదరి, ఫీల్డ్ ఆఫీసర్ సాగర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ ద్వాక్రా మహిళా సంఘాల అభివ ృద్ధి కోసం యూని యన్ బ్యాంక్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. తక్కువ వడ్డీతో కూడుకున్న లోను నగదు ఇస్తామన్నారు. ఒక్కొక్క సంఘానికి 20 లక్షల వరకు లోను ఏర్పాటు చేస్తామన్నారు. తక్కువగా వడ్డీ ఉంటుందని మహిళలకు వివరించారు. మహిళలు బ్యాంకు మేనేజర్ తో మాట్లాడుతూ సంఘాలలో పడినటువంటి ఇబ్బందులు బ్యాంకు మేనేజర్ ద ృష్టికి తీసుకెళ్లగా అక్కడ ఆయన మహిళలకు అర్థమయ్యే విధంగా వివరించి చెప్పడంతో మహిళలు హర్షం వ్యక్తం తెలిపారు. గతంలో ఎవరూ కూడా ఇలా మాకు పామిడి నుంచి వచ్చి చెప్పిన వారు లేరని, ఇక్కడికి వచ్చి తమకు చెప్పడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఇంటర్న్ షిప్

విశాలాంధ్ర-పామిడి: టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 2019 నుండి 9,10వ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ విద్యను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యాంశంలో వృత్తి విద్యను అందిస్తున్నారు. నూతన విద్యా విధానం ప్రకారం జనరల్ సబ్జెక్టుతోపాటు ఒక వ ృత్తి విద్యను కూడా విద్యార్థులు నేర్చుకొని సమాజంలో నిరుద్యోగాన్ని తొలగించేందుకుగాను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 2016 నుండి ఈ కొత్త వ ృత్తి విద్యలను పాఠ్యాంశముగా చేర్చారు. దీనిలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు దసరా సెలవులలో ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్ర జీసిడిఒ ఏడి.సైయద్ రవూఫ్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ దీని ద్వారా పిల్లల పాఠ్యపుస్తకాల చదువులతోపాటు నిజ జీవిత అనుభవాన్ని పిల్లలు తెలుసుకోవడం ద్వారా ఆ పరికరాల పనితీరు, వాటికి ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలను తెలుసుకుంటారని, ఈ కార్యక్రమం ద్వారా తమ చదువు తర్వాత చాలా సులభతరంగా ఉద్యోగాలను సాధించగలరని తెలిపారు. ఇలా పరిశ్రమలలో విద్యను నేర్చుకోవడం ద్వారా తాము కూడా మునుముందు పారిశ్రామిక వేత్తలుగా ఎదగగలరన్నారు. స్థానిక బాలాజీ ఎలక్ట్రికల్స్, మాబు ఎలక్ట్రికల్స్, మల్లి టీవీ రిపేర్ షాపుల నందు 20మంది విద్యార్థినీ విద్యార్థులు ఎలక్ట్రికల్ పరికరాల నందు శిక్షణ పొందుతుండగా 6 మంది విద్యార్థులు బెంగళూరు బేకరీ నందు ఫుడ్ ప్రాసెసింగ్ శిక్షణ పొందుతున్నారు. టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులైన కె.రామ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో రెండు ఒకేషనల్ గ్రూపులకు విద్యలను ప్రభుత్వం నియమించి నందుకు పిల్లలకు ఎంతో ఉపయోగదాయకంగా ఉంటుందని, దీని ద్వారా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

నూతన డైనింగ్ హోల్, విడిది గదుల నిర్మాణానికి పూజ

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం అరెకటికల ఆరాధ్య దైవం శ్రీ సునామ జకినీ మాత అమ్మవారి ఆలయంలో సోమవారం నూతన వసతి గదులు డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంతకల్ టిడిపి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా,టిడిపి గుత్తి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, మున్సిపల్ కమీషనర్ జాఫర్ మియా హాజరయ్యారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో వసతి గదులు, డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎంపీ లాండ్స్ కింద ఆలయానికి 10రూ.లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ ఆలయ సమావేశంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సునామా జకినీ మాత ఆలయ కమిటీ అధ్యక్షులు ఎం.ఏ లక్ష్మణరావు, ఆలయ ధర్మకర్త కె.సురేష్ రావు,అరెకటిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుత్తి ఆలయ వైస్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్, ఆరెకటిక రాష్ట్ర అధ్యక్షులు, గుత్తి ఆరెకటిక ఆలయ వైస్ ప్రెసిడెంట్ ఎం.చంద్రశేఖర్, ఆలయ కార్య నిర్వాహక అధ్యక్షులు ఎంకే సాయినాథ్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రావు కోశాధికారి సుధాకర్ రావు మహిళా అధ్యక్షురాలు సరస్వతి బాయి,ఆరెకటిక యువకులు భాగ్యరాజ్, అమర్, శ్రీనాథ్, కిషోర్, సుదర్శన్, అనిల్, మల్లేష్, ఆరెకటిక కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు చికెన్ శీన, జక్కల చెరువు ప్రతాప్,రైటర్ రామక ృష, బీసీ కాలనీ రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌరీదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని సాలే వీధిలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో ఐదవ రోజు అమ్మవారు గౌరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. పట్టణంలోని సాలే వీధిలోని అంబా భవాని దేవాలయంలో ఐదవ రోజు అమ్మవారు అర్ధనారీశ్వరుడు అలంకరణములో భక్తాదులకు దర్శనమిచ్చారు. ఈ నిర్వహణ స్వకుల సాలే సమాజము, స్వకుల సాలే మహిళా మండలి, అంబా భవాని దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణములోని యాదవి వీధిలో గల గాయత్రీ దేవాలయములో ఐదవ రోజు అమ్మవారు మీనాక్షి దేవి అలంకరణములో భక్తాదులకు దర్శనమిచ్చారు. దాతలు, భక్తాదులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చక సంక్షేమ సంఘం, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, వేద మాత గాయత్రీ దేవి ఆలయ కమిటీ వారు నిర్వహించారు.

సీమంతం కార్యక్రమం డిప్యూటీ తాహాశీల్దార్

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల తహాశీల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న నరసింహామూర్తి బార్య అనిత సీమంతం టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కారర్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ తాహాశీల్దార్ రాం భూపాల్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ పాల్గొని అనితను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రాజు, శివమ్మ, రామప్ప, కరుణాకర్, తిప్పేస్వామి, సర్వేయర్ జయరాజ్, వీఆర్ఏలు లింగప్ప, పెన్న ఓబులప్ప దాసన్న తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుకు మంచి స్పందన..

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని కూడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా ఉరవకొండ నియోజక వర్గం కూడేరు మండలం నందు ఉరవకొండ అసెంబ్లీ కన్వీనర్ కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన సోమవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భారీగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు సంధి రెడ్డి, శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర మాజీ కార్యదర్శి చిరంజీవి రెడ్డి, బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్క బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షులు నుండి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయవలసిందిగా అయినా బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ సోమవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం దాదాపు 800 పైగా కూడేరు టౌన్ నందే సభ్యత నమోదు చేయడం జరిగిందని, పార్టీ సభ్యత్వంలో ప్రజలు పాల్గొంటున్నారన్నారు. మండల బీజేపీ అధ్యక్షులు ఆంజనేయులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మలోబులు, కొర్రకోడు గోపాల్, దళిత మోర్చా నాయకులు రాము, బీజేవైఎం నాయకులు రమేష్, బాలకృష, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రజకులు ఆర్థికంగా, రాజకీయపరంగా ఎదగాలి

విశాలాంధ్ర-ధర్మవరం: రజకులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు నరసింహులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇటీవలే చేతి వ ృత్తిదారుల సమైక్య ఆధ్వర్యంలో గుంటూరులో రాష్ట్ర సదస్సు జరిగిందని, ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రజక వృత్తిదారుల సమైక్య ప్రధాన కార్యదర్శి లింగమయ్య, జిల్లా జ్యోతి వృత్తిదారుల సమైక్య సంఘం అధ్యక్షులు బత్తలాపురం నర్సింహులు హాజరు కావడం జరిగిందని, ఎన్నో విషయాలు తెలియజేయడం జరిగిందన్నారు. వెనుకబడిన కులం ఏదైనా ఉంది అంటే అది రజకుల కులమేనని తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో వెంటనే చేర్చాలని, రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని,, బీసీ కార్పొరేషన్ ద్వారా నేరుగా సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ధోబి గాట్లు వెంటనే ఏర్పాటు చేయాలని దోబీలకు ఉచిత కరెంటుగా 500 యూనిట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా మా జీవన పరిస్థితులు మారలేదని వారు వాపోయారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కలిసి గతంలో వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రజకులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనూ, సబ్ జైల్లోనూ, దేవస్థానాల్లోనూ,రజక ధోని పోస్టులు వారికే ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ద్వారా రజకులకు తగిన న్యాయం చేయాలని వారు తెలిపారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రజకుల్ని ఎస్సీ జాబితాలోకి చేర్చే విషయాన్ని తప్పనిసరిగా పెట్టాలని తెలిపారు. రజకులకు ప్రత్యేకంగా ఒక కాలిని ఏర్పాటు చేసి ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని వారు తెలిపారు. త్వరలో రజకుల అందరూ కలిసి ఎమ్మార్వో కు,, ఆర్డిఓకు, నియోజకవర్గ ఎమ్మెల్యేకు, ఆయా మంత్రులకు, జిల్లా కలెక్టర్లకు మెమొరండం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేంతవరకు తాము తీవ్రంగా పోరాడుతామని, ఉధ ృతమైన పోరాటంతో పాటు రిలే నిరాహార దీక్షలు కూడా చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రజక వ ృత్తిదారుల సంఘం నాయకులు జి రామక ృష 28వ వార్డు రజక సంఘం నాయకులు రాము, ఓవన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం భువన విజయం నందు సోమవారం సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మని యోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు,భూ-ఆస్థి వివాదాలు, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు మంత్రి తో విన్నవించుకున్నారు. మంత్రి ఓపికగా వారి సమస్యలు విన్నారు. ఇందులో ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో తమ భూములను వైసీపీ నాయకులు దౌర్జన్యంతో ఆక్రమించారని పలువురు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి తాము సాగులో ఉన్నప్పటికీ ఆన్ లైన్ లో నుంచి తొలగించి వైసీపీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని వాపోయారు. తమ భూములు తమకు దక్కేలా చూడాలని విన్నవించారు. పింఛన్లు పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ తమకు ఇవ్వడంలేదని కొందరు గతంలో వచ్చే పింఛన్లను తొలగించారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రేషన్ కార్డుల విషయంలో కూడా ఇలాంటి ఫిర్యాదులే వచ్చాయి. వీటిపై కనీసం ఇప్పుడైనా తమకు న్యాయం చేయాలని పలువురు వినతులు అందజేశారు. వారి సమస్యలపై పరిశీలించి వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అధికారులకు తెలిపారు. మొత్తం 410 ఫిర్యాదులు అందాయి.ప్రతీ సోమవారం జరిగే ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేఛగా విన్నవించుకోవచ్చన్నారు. ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తాహసిల్దార్ శ్రీధం పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: పేద ఖైదీలకుసాధికార కమిటీ అమలపై జిల్లా స్థాయి కమిటీ చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు పేద ఖైదీలకు సాధికార కమిటీ అమలపై జిల్లా కమిటీ ఏర్పాటుపై సభ్యుల ఎంపికపై సమీక్షించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూహెరాం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ, భారత ప్రభుత్వం పేద ఖైదీలకు మద్దతు కోసం ఒక పథకాన్ని రూపొందించిందని, దాని ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు. తమపై విధించిన జరిమానా చెల్లించలేక లేదా ఆర్థిక ఇబ్బందుల కారణంగా బెయిల్ పొందలేక జైళ్ల నుంచి విడుదల కాలేకపోతున్న పేద ఖైదీలు. ఇందుకు అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.పేద ఖైదీలకు ఆసరా పథకం అమలు కోసం మార్గదర్శకాలు ప్రామాణిక కార్యాచరణ ప్రక్రియ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా జడ్జి నామినీగా సంబంధిత జైలు ఇంచార్జి న్యాయమూర్తి. కమిటీలు సభ్యులుగా ఉంటారని, కమిటీలకు సభ్యులుగా నియామకాలు త్వరితగతిన పూర్తిచేయాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో బి.రవి శంకర్ రెడ్డి, జిల్లా జైలు అధికారి ఇంచార్జ్, జిల్లాలోని జైళ్ల అధికారులు బ్రహ్మానంద రెడ్డి, అంజ నాయక్, శ్రీనివాసరావు, వాసు దేవ రెడ్డి, రామాంజ నేయులు, చంద్రకళ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.